


అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
గురువారం 23- 01 - 2025

# నివేశన స్థలాల మంజూరులో అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు..!

## - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి జగదీష్ ఆరోపణ

గుంతకల్లు, జనవరి 22 (అనంత ప్రభ)

ప్రభుత్వాలు పేద ప్రజలకు కాసింత గూడు కల్పించాలన్న సదుద్దేశంతో నివేశన స్థలాలను మంజూరు చేస్తుంటే వాటి విషయంలో సంబంధిత అధికారులు మాత్రం చేతివాటం ప్రదర్శిస్తూ లబ్ధి పొందుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి జగదీష్ ఆరోపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర వ్యాపిత పిలుపు మేరకు బుధవారం ఆ పార్టీ గుంతకల్లు శాఖ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంతకుముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి జగదీష్ ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు గూడు కల్పించాలన్న సదుద్దేశంతో ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు నిర్మించి ఇస్తుంటే సంబంధిత అధికారులు మాత్రం వాటి మంజూరు కేటాయింపు విషయంలో చేతివాటం ప్రదర్శిస్తూ పేదలకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. పేదలకు కేటాయించే భూముల కొనుగోలు మొదలు వారికి పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చే విషయంలో అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో సొమ్మును జమ చేయకుండా స్వంత ఖాతాకు మళ్ళించుకుంటున్నారని ఆరోపించారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 39 వేల కోట్ల పైచిలుకు మొత్తానికి లెక్కలు చెప్పాల్సిందిగా తాము అధికారులను డిమాండ్ చేస్తున్నామన్నారు.

గుంతకల్లు పట్టణంలో 2014-19 మధ్యకాలంలో అప్పటి తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో వేలాదిమంది పేదలకు ఇండ్ల నివేశన స్థలాలు మంజూరు చేశ-ారన్నారు. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ నివేశన స్థలాలను రద్దు చేస్తూ ఆ స్థలాలను పొందిన లబ్ధిదారుల పేర్లు మాత్రం వెబ్ ల్యాండ్ లో పొందుపరిచారన్నారు. తాజాగా ఇటీవల అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం ప్రస్తుతం అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని నిర్ణయించడంతో అర్హులైన లబ్ధిదారుల స్థలాలు కేసర స్థాయిలో రద్దు కావడం, వెబ్ ల్యాండ్ లో మాత్రం వారి పేర్లు పొందుపరచడంతో వారు ఇరుకున పెట్టారన్నారు. ప్రస్తుతం టిడిపి కుటుంబ ప్రభుత్వం పేదలకు రెండు సెంట్ల స్థలంతో పాటు అక్క గృహం నిర్మించుకునేందుకు రూ.4 లక్షలు కేటాయించడాన్ని తాము



హర్షిస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వం జగనన్న కాలనీల్లో సెంటు స్థలం కేటాయించి నిర్మాణానికి రూ.1.80 లక్షలు మాత్రమే కేటాయించడంతో పేదలు ఇల్లు నిర్మించుకునేందుకు శ్రద్ధ చూపలేదన్నారు. ప్రస్తుతం కూటం ప్రభుత్వం జగనన్న లేఔట్లలో పేదల కేటాయించిన ఒక సెంటు స్థలాన్ని రెండు సెంట్లుగా కేటాయించి.. ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. కూటమి ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాల మంజూరు విషయంలో ఆసక్తి చూపుతుంటే మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు మాత్రం పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్. గోపీనాథ్,సహాయ కార్యదర్శి ఎస్ఎండి. గౌస్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం. వీరభద్ర స్వామి, సహాయ కార్యదర్శి బి. మహేష్, 26వ వార్డు కౌన్సిలర్ బి. లక్ష్మి,రూరల్ కార్యదర్శి పి.రాము, నాయకులు దేవేంద్ర, గడ్డం వెంకటేష్, నూర్ బాష,సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసీ. కుల్లాయప్ప,ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, పుల్లయ్య,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు సురేష్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశీ,నందు ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు వినోద్, వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కొల్లా పురమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



ఉరవకొండ, జనవరి 22 (అనంత ప్రభ)

కనేకల్ మండలం నాగేపల్లి గ్రామంలో వెలిసిన కొల్లా పురమ్మ ఊరు దేవర వేడుకలకు రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు హాజరయ్యారు. బుధవారం వైభవముగా కన్నుల పండగ ఊరి దేవర నిర్వహించారు. మంగళ, బుధ వారం రెండు రోజులపాటు ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లా నలుమూలాలనుంచే కాకుండా కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజల అభిషేకాలు చేయించుకొని మొక్కుబడులను తీసుకున్నారు. రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. నాగేపల్లి గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. గ్రామస్తులు అమ్మవారి నైవేద్యం కోసం పొట్టేళ్లు, కోళ్లు బలి ఇచ్చి పూజల నిర్వహించారు. గ్రామస్తులు, బంధువులు, శ్రేయోభిలాషులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొని ఊరి దేవర కు వెళ్లి విందులో పాల్గొని ఆయా గ్రామాలకు వెళ్ళిపోయారు. గ్రామంలో ఏ వీధిలో చూసినా జనం తో కిటకిటలాడింది. కనేకల్ ఎస్సై ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి వాహనాలన్నీ ఊరు బయట పార్కింగ్ చేశారు. నాగేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు వాళ్ళం వెంకటేశులు, ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు కు స్వాగతం పలికి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ లాలెప్ప, సీనియర్ నాయకుడు రైస్ మిల్ ఆనందు,దేవరింటి బాల చంద్ర నాయుడు గరుడచేడు ఆనంద రెడ్డి, బీటీ వెంకటేశులు, విడపనకల్ మండల కన్వీనర్ బీడీ మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాడికి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి





యాడికి, జనవరి 22 (అనంత ప్రభ)

తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి యాడికి మండలం నగరూరు, తూట్రాళ్లపల్లి గ్రామాల్లో పర్యటించారు. ముందుగా నగరూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత 15 సంవత్సరాలుగా ఎస్సీ కాలనీలో ఉన్న దారి సమస్యను కాలనీలోకి వెళ్లి పరిశీలించారు. దారి సమస్యను త్వరగా పరిష్కరించాలని తహసిల్దార్ ప్రతాపరెడ్డిని ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామంలో మురికినీటి సమస్య అధికంగా ఉండడంతో కొత్త కాలువలు నిర్మించి సమస్యను పరిష్కరించాలని ఆర్డబ్ల్యూఎస్ డీఈ, జేఈఈ లను కూడా ఆదేశించారు. స్థానిక జడ్పీ హైస్కూల్ కు వెళ్లి విద్యార్థులతో ముచ్చటిస్తూ, నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులను ఆదేశిస్తూ విద్యను సక్రమంగా బోధించాలన్నారు. ఈ సంవత్సరం మంచి ఫలితాలు రావాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులకు ఆటలలో నైపుణ్యం సాధించేటట్లు కృషి చేయాలన్నారు. అనంతరం తూట్రాళ్లపల్లి గ్రామములో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో ఉన్న సమస్యలు పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గత 5 సంవత్సరాలుగా రస్తా విషయంలో రెండు కుటుంబాలు ఘర్షణ పడుతుండడంతో ఆ ప్రాంతానికి వెళ్లి సమస్యను పరిష్కరించాలని ఈఓఆర్డిని ఆదేశించారు. యాడికి కాల్వకు నీళ్లు వదలాలని కొంతమంది రైతులు కోరగా వచ్చే సంవత్సరం విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రతాపరెడ్డి, ఎంపిడిఓ వీర్రాజు, సీఐ ఈరన్న, ఈ ఓ ఆర్ డి శశికళ, ఏపిఎం చంద్రశేఖర్, ఏవో వీరస్వామి, సచివాలయ కార్యదర్శులు, మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, పరిమి చరణ్, రవికుమార్ రెడ్డి, నాగ మునిరెడ్డి, శ్యాంసుందర్, కోడూరు నీలకంఠారెడ్డి, వెంకటనారాయణరెడ్డి, విశ్వనాథ్, గుండా నారాయణస్వామి, తిరంపురం నీలకంఠ, వెలిగండ్ల ఆదినారాయణ, నరసింహులు, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముద్దలాపురం దేవర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కొనకొండ్ల రాజేష్

కూడేరు, జనవరి 22 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని ముద్దలాపురం, ఉదిరిపికొండ గ్రామాలలో బుధవారం రోజున జరిగిన ఊరి దేవర కార్యక్రమాన్ని ఆయా గ్రామాల పెద్దలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల స్థానికులు ఆహ్వానం మేరకు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్,దేవర కార్యక్రమంలో పాల్గొన్నారు. బిజెపి అనంతపురం జిల్లా నూతన అధ్యక్షులుగా ఆయన నియామకం కావడం మొట్టమొదటిసారిగా కూడేరు మండల బిజెపి నాయకుల ఆహ్వానాల మేరకు ముద్దలాపురం దళితుల కాలనీలో ముత్యాలమ్మ ఆలయమును సందర్శించి ఆలయము నందు ప్రత్యేక నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా రాష్ట్ర బిజెపి పార్టీ హైకమండ్ ఆదేశాలతో, జిల్లా పార్టీ నాయకుల సహాయ సహకారాలతో బిసి కురుబ సామాజిక వర్గానికి చెందిన నాకు అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షునిగా ఎన్నుకోవడం, నా సొంత మండలం కూడేరు అయిన గ్రామ దేవర ఉత్సవాలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని , అలాగే అమ్మవారి చల్లని ఆశీస్సులు అందరి పైన ఉండేలా గ్రామ దేవతలైన పెద్దమ్మ, ముత్యాలమ్మ



వారిని కోరుకున్నట్లు ఆయన విలేకరులకు తెలియజేశారు, అలాగే గ్రామాలలో ఉన్న ప్రజలు రైతులు, పిల్ల, పాపలు అందరూ కూడా ఆయురారోగ్యాలతో పాడిపంటలతో గ్రామీణ పల్లెలు కళకళలాడాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శివరాంపేట ఆంజనేయులు, సుధాకర్ స్వామి, సదానంద, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వెంకటేష్ నాయక్, కదిరప్ప, రాజు, బాలకృష్ణ, రమేష్ తదితరులు బిజెపి మండల నాయకులు ఆయన వెంట కార్యక్రమంలో పాల్గొన్నారు

# అవసరమైన అన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయండి మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం, జనవరి 22 (అనంత ప్రభ)

నగరంలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఎక్కడా చీకట్లు కనిపించకూడదని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు.నూతనంగా కొనుగోలు చేసిన వీధి దీపాలు, పుష్ కార్ట్స్ లను మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి,కమీషనర్ మల్లికార్జున రెడ్డి లతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ రూ.30 లక్షల వ్యయంతో 682 వీధిలైట్లు,రూ.10 లక్షలు వెచ్చించి 47 పుష్ కార్ట్స్ లను కొనుగోలు చేయడం జరిగిందన్నారు.నగరంలోని అన్ని డివిజన్లలో ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరిన ప్రాంతాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించామన్నారు.అదే విధంగా నగరంలో పారిశుద్ధ్య మెరుగుకు నూతనంగా 47 పుష్ కార్ట్స్ లను అందుబాటులోకి తీసుకువచ్చామని,వీటి ఏర్పాటు ద్వారా ఇంటింటి చెత్త సేకరణ సులభతరమవుతుందని పేర్కొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి తమ పాలకవర్గం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్,అభూసాలేహా,బాలాంజనేయులు,శేఖర్ బాబు,ఈఈ షాకిర్ హుస్సేన్,డిఈ ద్రాక్షాయణి,ఏఈ సాయినాథ్‌బాబు,వైసీపీ నాయకులు దాదూ,రవీంద్ర రెడ్డి,రవి,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

# రాతిదూలం పోటీలలో ఎద్దుల జతను ప్రారంభించిన పామిడి వీరా..

పామిడి, జనవరి 22 (అనంత ప్రభ)

పామిడి పట్టణం కొండూరు రోడ్డు సమీపంలో అంకాలమ్మ మరియు కుంటేమ్మ జాతరలో పాల్గొని 5 వ ఎద్దుల జతను ప్రారంభించిన ఏ డి సి సి బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరా. ఈ సందర్భంగా ఏడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ పామిడి వీర మాట్లాడుతూ శ్రీ అంకాలమ్మ కుంటేమ్మ 17 వార్షికోత్సవం ప్రతి ఒక్క రైతన్న పండుగగా జరుపుకుంటున్నామని, ప్రతి సంవత్సరం ఈ జాతరను రైతన్నలు అందరూ కలిసి ఘనంగా జాతరను జరుపుకుంటున్నారని, అంతేకాకుండా ఈ జాతర సందర్భంగా రాతి దూలం పందాలను నిర్వహించడం మరియు విజేతలకు బహుమతులను అందజేయడం సంతోషదాయకమైనదని ఈ సందర్భంగా తెలపడం



జరిగింది. దూలం పందాలకు విచ్చేసినటువంటి పోటీదారులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ డి సి సి బ్యాంక్ మాజీ చైర్మన్ పామిడి వీర మరియు వైసిపి నాయకులు పాల్గొనడం జరిగింది..

# యువతలో నైపుణ్యాన్ని పెంపొందించాలి

అనంతపురం, జనవరి 22 (అనంత ప్రభ)

యువతలో నైపుణ్యాభివృద్ధి పెంపొందించడం ద్వారానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. దీన్ని దృష్టిలో ఉంచుకుని 'సంకల్ప', 'పీఎం విశ్వకర్మ' పథకాల కింద విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి' అని కలెక్టర్ వి.వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా నైపుణ్య కమిటీ (డీఎస్‌సీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో నైపుణ్యాభివృద్ధికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 'సంకల్ప' ద్వారా యువతకు శిక్షణ ఇచ్చేందుకు కేంద్రాల సంఖ్య పెంచాలని చెప్పారు. శిక్షణ తరువాత ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్‌మేళాలు నిర్వహించాలన్నారు. మెరుగైన



సమాచారం కోసం డీఎస్‌సీ (డిస్ట్రిక్ట్ స్కిల్ కమిటీ ) సభ్యులు వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆటోమోటివ్, మైనింగ్ రంగాల కోసం సమగ్ర శిక్షణ కోర్సులను నిర్వహించాలని చెప్పారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు



యాడికి, జనవరి 22 (అనంత ప్రభ)

అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు యాడికి సీ ఐ ఎం ఈరన్న తెలిపారు. యాడికి మండలం వేములపాడు గ్రామ క్రాస్ వద్ద అక్రమ మద్యం అమ్ముతున్న కొలిమి ఇస్మాయిల్ అని వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 32 మద్యం బాటిళ్లు మరియు 4 బీర్ బాటిల్లు స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యాడికి మండల పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాల గురించి గానీ గొడవల గురించి గానీ సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 గాని యాడికి పోలీస్ వారికి గాని తెలియచేయాలని తెలిపారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానము



యాడికి, జనవరి 22 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో వెన్నపూస రామాంజనేయులు రెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా ఆయన భార్య వెన్నపూస నాగసునీత, కుమారుడు హరినాథ్ రెడ్డి, కుమార్తె తన్మయి వీరి కుటుంబము అగాపే ఆశ్రమములోని వృద్ధులకు అన్నదానం చేశారని, గతంలో కూడా వెన్నపూస రామాంజనేయులు రెడ్డి మొదటి వర్ధంతికి కూడా ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించారని ఆశ్రమ నిర్వాహకుడు బత్తుల ప్రసాద్ తెలిపారు, ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ మరియు ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## కర్నూల్ లో కీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ధి



ఉరవకొండ, జనవరి 22 (అనంత ప్రభ)

కర్నూలు జిల్లాలో ఓ కీచక ఉపాధ్యాయుడి బాగోతం బయటపడింది, కర్నూలు జిల్లా కోడుమూరు మండలం వెంకటగిరి ప్రాథమిక పాఠశాలలో ఓ కీచక ఉపాధ్యాయుడికి బుధవారం దేహశుద్ధి చేశారు

పాఠశాల విద్యార్థినులపై లక్ష్మన్న అనే టీచర్ లైంగిక వేధింపులకు పాల్పడినట్లు సమాచారం. పాఠశాలలో ఐదవ తరగతి చదువు తున్న విద్యార్థినులను లైంగికంగా వేధించడంతో వారు తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు

గ్రామ ప్రజలందరూ కలిసి ఉపాధ్యాయుడికి చెప్పులతో కొట్టి పాఠశాల గదిలో బంధించారు. పోలీసులు పాఠశాలకు చేరుకుని టీచర్‌ను విచారిస్తున్నారు

## జిల్లాకు 24న ప్రాథమిక విద్య కమిషనర్ రాక




అనంతపురం, జనవరి 22 (అనంత ప్రభ)

పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు ఈనెల 24న జిల్లాలో పర్యటించనున్నారు. ప్రభుత్వం కొత్తగా తీసుకొస్తున్న పంచాయతీ మోడల్ ప్రైమరీ పాఠశాలల విధానంపై సమీక్షించనున్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో ఉదయం 9 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం స్థానిక పంగల్‌రోడ్డులోని ఆర్డీటీ అంధ విద్యార్థుల పాఠశాలలోని ఆడిటోరియంలో ఉమ్మడి జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల విద్యాశాఖ అధికారులు ప్రసాద్‌బాబు, కిష్టప్ప, సమగ్ర శిక్ష ఏపీసీలు శైలజ, దేవరాజు, డీసీఈబీ కార్యదర్శులు గంధం శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, డీవైఈఓలు శ్రీనివాసరావు, శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈఓలు మాట్లాడుతూ కమిషనర్ నిర్వహించే సమీక్షకు అన్ని వివరాలతో హాజరుకావాలని ఆదేశించారు. ముఖ్యంగా పంచాయతీ మోడల్ ప్రైమరీ పాఠశాలలకు సంబంధించి అన్ని వివరాలు ఉండాలన్నారు. పూర్తిగా అవగాహన కల్గి ఉండాలని సూచించారు. కమిషనర్ ర్యాండమ్‌గా స్కూళ్ల గురించి ఆరా తీస్తారన్నారు. ఉమ్మడి జిల్లాలోని డీవైఈఓలు, ఎంఈఓలు, మోడల్ ప్రైమరీ పాఠశాలల హెచ్‌ఎంలు, సీఆర్టీలు తప్పకుండా హాజరుకావాలని ఆదేశించారు.




# ఉరవకొండ ఓటర్లు ఎంపీకు చేదా?

- ఉరవకొండకు ఎంపీ ఉనికి ఏది?
- ఏరు దాటిన తర్వాత ఎంపీదీ తగలేసే రకం



ఉరవకొండ, జనవరి 22 (అనంత ప్రభ)

అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణది ఏరు దాటాక తప్పలేసే రకమని ప్రజలు తూర్పారబడ్డారు. ఎంపీకి ఉరవకొండ ఓటర్లు అంటే చేదా అంటూ ఘాటుగా విమర్శలు గుప్పిస్తున్నారు.

ఉరవకొండ, అనంతపురం జిల్లా ఆది నుంచి తెలుగుదేశం పార్టీకి పెట్టని గోడ. ఎన్నికలు ముగిసి 8 నెలలు కావస్తున్నప్పటికీ ఉరవకొండ నియోజకవర్గాన్ని ఆయన పట్టించుకోవటం లేదు. ఉరవకొండ నియోజకవర్గం వైపు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నికల ముందు అది చేస్తాం ఇది చేస్తాం అంటూ ఎన్నో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు. అయితే ఎన్నికలు ముగిసి 8 నెలలు కావస్తున్నప్పటికీ ఉరవకొండ ప్రజలను కలిసి, ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన పాపాన పోలేదు.

బలహీన వర్గానికి చెందిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ బరిలో దించారు. అత్యంత సౌమ్యుడు, వివాదరహితుడు ఆయన. అందుకే ఆయన గెలుపు సునాయాసంగా మారింది. ఎన్నికల హామీలు విస్మరించినా, ఎన్నుకున్న ఓటర్లను విస్మరించినాఆ నాయకునికి పుట్టగతులు ఉండవు అన్నది నిష్టుర సత్యం.

ఉరవకొండ నియోజకవర్గంలో అధిక శాతం వెనుకబడిన వర్గాలకు చెందిన ఓటర్లు ఉన్నారు. వీరు తెదపాను బలపరుస్తున్నారు. ఎన్నికల్లో, ప్రచారంలో పాల్గొనక పోయినప్పటికీ అంబికా లక్ష్మీనారాయణ ను ఉరవకొండ ప్రజలు నీరాజనాలు పట్టారు. ఆయనతో పాటు మంత్రి పయ్యావుల కేశవును గెలిపించారు.

గత ఎనిమిది నెలలుగా అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అయితే ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమంలో ఆయన పాలుపంచుకోలేదు. దీంతో ఉరవకొండ ప్రజలు అంటే ఆయనకు చేదా అని బీసీ వర్గాల్లో లుకలుకలు మొదలయ్యాయి.

ఉరవకొండ వాసులకు తాగునీటి ఎద్దడి నెలకొంది. అలాగే గత 25 సంవత్సరాలుగా కూరగాయల మార్కెట్ సౌకర్యం లేక రోడ్ల కిరువైపున కాయగూరలు విక్రయిస్తున్నారు. ఆటో స్టాండ్ లేక పట్టణంలో ఎక్కడ అంటే అక్కడే పార్కింగ్ చేస్తూ వాహన చోదకులు ప్రజలకు అసౌకర్యాలు కల్పిస్తున్నారు.

ఎంపికైన ఎంపీ తన అభివృద్ధి నిధులను ఉరవకొండ అవసరాలకు మంజూరు చేసి చేదోడు వాదోడుగా ఉండాలి. ప్రతి అభివృద్ధి సంక్షేమ పథకాల మంజూరు విషయంలో కేంద్ర ప్రభుత్వ నిధులను విడుదల చేయించడంలో ముందంజలో ఉండాలి. అలా ఉంటే ప్రజలు హర్షిస్తారు. లేకపోతే భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెబుతారు. ప్రజలే దేవుళ్ళని నమ్మిన సిద్ధాంతకర్త నందమూరి తారక రామారావు. ఆయన ఆశయ సాధనలో పాలుపంచుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## హెూల్ సేల్ కూరగాయల దళారుల నుండి మార్కెట్ చిన్న తరహా వ్యాపారస్తులను కాపాడాలి



ఉరవకొండ, జనవరి 22 (అనంత ప్రభ)

మడకశిర మార్కెట్ లో రోజుల తరబడి ఉన్న చిన్న తరహా వ్యాపారస్తులకు అన్యాయం చేస్తున్నారు అని సిపిఐ (యం. యల్) లిబరేషన్ కమిటీ కార్యదర్శి ఎన్ జి కన్యాకుమారి వాపోయారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడకశిర నందు వారానికి ఒక్కరోజు సంత జరుగుతుంది కానీ అనేక సమస్యలతో వ్యాపారాలు చేస్తున్న చిన్న తరహా వ్యాపారస్తులకు తీవ్ర అన్యాయం చేసే విధంగా ఉదయం 3 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహించాల్సిన వంటి వ్యాపారాన్ని వారు ఈ చిన్న వ్యాపారస్తులను కడుపు కొట్టడానికి రోజంతా నిర్వహించి మార్కెట్ను కట్టు పెట్టుకొని ఉన్నటువంటి చిన్న వ్యాపారస్తులను నష్టాలకు బలి చెయ్యడం జరుగుతుంది, కాబట్టి మార్కెట్ నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నటువంటి హెూల్‌సేల్ వ్యాపారస్తులను కట్టడి చేసి మార్కెట్లో రోజుల తరబడి వ్యాపారం నిర్వహిస్తున్నటువంటి చిన్న తరహా వ్యాపారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది లేనిపక్షంలో వ్యాపారస్తులను కలుపుకొని ఉద్యమానికి దిగుతామని హెచ్చరించారు ఈ ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మ, ధనుంజయ్ , దుర్గమ్మ, మెట్టబండప్ప, పవిత్ర, హనుమంత్ తాజుద్దీన్ పాల్గొన్నారు

## ఘనంగా జరిగిన అంకాలమ్మ కుంటెమ్మ ల 17 వ వార్షికోత్సవ జాతర..



పామిడి, జనవరి 22 (అనంత ప్రభ)

పామిడి పట్టణము నందు వెలసినటువంటి అంకాలమ్మ, కుంటమ్మ జాతర సందర్భంగా బుధవారం రోజున న్యూ కేటగిరి విభాగంలో దూలం పందాలను నిర్వహించడం జరిగింది. అందులో విజేతలైనటువంటి జతలు ఈ విధంగా ఉన్నాయి, న్యూ క్యాటగిరి విభాగంలో బోరెడ్డి కేశవరెడ్డి పెద్ద కొట్టాల గ్రామం నంద్యాల జిల్లా వారి ఎద్దులు 4520 అడుగుల దూరాన్ని పూర్తిచేసుకుని మొదటి స్థానానికి కైవసం చేసుకుంది. మొదటి బహుమతిగా 50,000. రెండవ విజేత జూటూరు రామకృష్ణారెడ్డి రంగాపురం ప్యాపిలి మండలం నంద్యాల జిల్లా మరియు మిడుతూరు ఇంద్రసేనారెడ్డి గోర్లగుంట గ్రామం బేతంచెర్ల మండలం నంద్యాల జిల్లా వారి ఎద్దులు 4500 అడుగులు దూరాన్ని లాగి విజేతగా నిలిచాయి. రెండవ బహుమతిగా 40,000. మూడో విజేత నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి బాలయ్య గారి పల్లె గ్రామం పెండ్లిమర్రి మండలం వైయస్సార్ జిల్లా వారి ఎద్దులు 4433 అడుగులు దూరాన్నిలాగే విజేతగా నిలిచాయి. మూడవ బహుమతిగా 30,000. నాలుగవ విజేత కోనేపల్లి ఇంద్రారెడ్డి అక్కంపల్లి గ్రామం అనంతపురం జిల్లా వారి ఎద్దులు 4220.8 అడుగులు దూరాన్నిలాగి విజేతగా నిలిచాయి. నాలుగవ బహుమతిగా 20,000. ఐదవ విజేత మేడ వంశి రెడ్డి బలిసింగాయపల్లి గ్రామం చెన్నూరు మండలం కడప జిల్లా మరియు చంద్ర శ్రీకాంత్ రెడ్డి రోగువారిపల్లె గ్రామం కడప జిల్లా వారి ఎద్దులు 4179.4 అడుగులు దూరాన్ని లాగి విజయదగా నిలిచాయి. ఐదవ బహుమతిగా 10,000. ఆరవ విజేత భావన శ్రీ ఖాదర్ ఖాన్ కొట్టాలపల్లి గ్రామం కడప జిల్లా వారి ఎద్దులు 3863.5 అడుగుల దూరం దూలాన్ని లాగి విజేతలుగా నిలిచారు. ఆరవ బహుమతిగా 5000 రూపాయలను బహుమతులుగా అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ అంకాలమ్మ శ్రీ కొంటెమ్మ జాతరను ఘనంగా జరుపుకోవడం జరిగిందని, ఆరు పళ్ళ విభాగం మరియు న్యూ క్యాటగిరి విభాగంలోని దూలం పందాలు ఘనంగా జరిగాయని,విజేతలుగా నిలిచినటువంటి వారికి బహుమతులను కూడా అందజేయడం జరిగిందని కమిటీ సభ్యులు తెలపడం జరిగింది..

## ఈనెల 20 నుంచి 31వ తేదీ వరకు పశు ఆరోగ్య శిభిరాలు.. పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి..



పుట్టపర్తి, జనవరి 22 (అనంత ప్రభ)

జిల్లా వ్యాప్తంగా ఈనెల 20వ తేదీ నుండి 31 వ తేదీ వరకు నిర్వహించే పశు ఆరోగ్య శిభిరాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు పశుసంవర్ధకశాఖ ఆద్వర్యంలో నిర్వహించే పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుతవం పశుపోషకులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ తగినన్ని నిధులు కేటాయిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునిస్తుందన్నారు. ఈ క్రమంలో పశువుల ఆరోగ్యానికి ఉత్పాధకను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి, పశుపోషణ ఖర్చు తగ్గించడానికి అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. పశు ఆరోగ్య శిబిరాల నిర్వహణకు జరిగిందన్నార 32 మండలాల్లో మండలానికి రెండు టీములు చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క టీములో ఒక పశు వైద్యుడు, ఒక పారా వెటరినరీ సిబ్బంది, పశువైద్య సహాయకులు ఇంకా గోపాలామిత్రులు వుంటారన్నారు.

ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ జెడి శుభ దాస్ మాట్లాడుతూ ఈ పశు ఆరోగ్య శిభిరాల్లో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించడం, అదేవిదంగా లేగదూడలకు, పాడి పశువులకు కూడా నట్టల నివారణ మందులు త్రాగించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా అనారోగ్యంగా వున్న పశువులకు చికిత్స చేస్తాము, గర్భకోశ వ్యాధులకు, ఎదకురాని పశువులకు, తిరగపొర్లు పశువులకు పరీక్ష చేసి చికిత్స అందజేస్తున్నామన్నారు.

ఈ క్యాంపుల గురించి రైతుల్లో అవగాహన కలిగించడానికి పోస్టర్లు, కరపత్రాలు ఏర్పాటు చేయడమైనదన్నారు. కాబట్టి జిల్లాలో గల రైతు సోదరులందరు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఉపయోగించుకోవాలని తెలిపారు

ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, జనవరి 22 (అనంత ప్రభ)

అనంతపురం కూటమి యమ్. యల్. ఏ. దగ్గుపాటి పత్రిక ముకంగా తెలపడం ఏమనగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసాగా ఉన్నారు

అర్బన్ టీడీపీ కార్యాలయంలో 5మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మొత్తం ఐదు మందికి 4లక్షల 2300 రూపాయల చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

తెలుగుదేశం ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోంది

ఆరోగ్యశ్రీ వర్తించని వారిని సీఎంఆర్ ద్వారా ఆదుకుంటున్నారన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

## మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ పూలకుంట పెద్దన్న మృతి



కూడేరు, జనవరి 22 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలో కమ్మూరు గ్రామానికి చెందిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ పూలకుంట పెద్దన్న మంగళవారం సాయంత్రం అనారోగ్యంతో అనంతపురం గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కమ్మూరు గ్రామ సర్పంచ్ చిన్న రంగా రెడ్డి పెద్దన్న కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మండలంలోని తోటి ఫీల్డ్ అసిస్టెంట్లు పెద్దన్న భౌతికాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బందు మిత్రుల ఆధ్వర్యంలో అంతిమ కార్యక్రమం నిర్వహించారు.

## గ్రామదేవర ఉత్సవాలలో పాల్గొన్న మాజీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్



కూడేరు, జనవరి 22 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని బుధవారం రోజున ముద్దలాపురం గ్రామ దేవత దేవర వేడుకకు స్థానిక సర్పంచ్ ఎబ్బిలి. ధనంజయ్య ఆహ్వానం మేరకు మాజీ బీసీ కార్పొరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్ ధనుంజయ్య కుటుంబ సభ్యులతో కలిసి గ్రామదేవరా ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## 'ఫ్రీహెూల్డ్' భూముల రిజిస్ట్రేషన్ల నిలిపివేత



ఉరవకొండ, జనవరి 22 (అనంత ప్రభ)

గత వైసీపీ ప్రభుత్వం.. యాజమాన్య హక్కుల కల్పన(ఫ్రీ హెూల్డ్) పేరుతో నిషిద్ధ జాబితా నుంచి తప్పించిన ఎసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లను మరో రెండు నెలల పాటు నిలిపివేస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వైసీపీ హయాంలో ఇందులో అక్రమాలు జరిగాయని కూటమి ప్రభుత్వ ప్రాథమిక విచారణలో తేలింది. ఈ మేరకు ఫ్రీహెూల్డ్ భూముల అక్రమాలపై పూర్తి సమాచారాన్ని పంపాలని కలెక్టర్లు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను ఆదేశించింది.

## శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన ,నూతన డీఎస్పీ..




పుట్టపర్తి, జనవరి 22 (అనంత ప్రభ)

ధర్మవరం డీఎస్పీ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హేమంత్ కుమార్ ఎస్పీ చాంబర్ లో ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ ని , మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. గతంలో తాడిపత్రి ట్రైనింగ్ డిఎస్పీగా పనిచేశారు.

ధర్మవరం సబ్ డివిజన్లో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించి అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్టు వేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్పీ గారు సూచించారు.



AP 4PG 23 01 2025 THURSDAY qxp_Layout 1 22-01-2025 09:58 PM Page 3











# నేరేడుపండు ప్రయోజనాలు



నేరేడు పండుని ఆంగ్లంలో ఆప్రికాట్ అంటారు. శీతల ప్రాంతాలలో ఎక్కువగా దొరుకుతుంది. ఆప్రికాట్ మరియు డ్రై ఆప్రికాట్ తినడం వలన అధిక మొత్తంలో మనం ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మన ఆహారంలో భాగంగా డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం మన ఆరోగ్యానికి అత్యంత మంచిది, అలాంటి డ్రై ఫ్రూట్స్ లో ఒకటి అయినా ఆప్రికాట్ ని ప్రతి రోజు తీసుకోవడం ఇంకా మంచిది.

ఆప్రికాట్ లో అధిక మొత్తంలో పోషక విలువలు మినరల్స్ ఉంటాయి, ఆప్రికాట్స్ లో స్థూల పోషకాలు మరియు సూక్ష్మ పోషకాలు కూడా ఉంటాయి. అందువలన ప్రతి రోజు ఆప్రికాట్ తీసుకోవడం వలన చాలా రకాల రుగ్మతలను దూరం చేసుక్కోవచ్చు.

## రక్తం పెరగడానికి నేరేడుపండు ఎలా ఉపయోగపడుతుంది ?

డ్రై ఆప్రికాట్ రక్తం పెరగటానికి చక్కగా పనిచేస్తాయి, ప్రతి రోజు ఆప్రికాట్ తినడం వలన హిమోగ్లోబిన్ ఉత్పత్తి పెరుగుతుంది, దీనిలో ఉండే కాపర్ ఇరాన్ గా శోషించబడుతుంది. వీటిలో ఉండే సెల్యులోస్ లాంటి పిచూ పదార్థాలు ఉండటం వలన శరీరంలోని నీటి స్థాయిని సమృద్ధిగా ఉంచడానికి సహకరిస్తాయి.
ఆప్రికాట్స్ లోని స్థూల పోషకాలు

100 గ్రాముల ఆప్రికాట్స్ లో 260 గ్రాముల శక్తి ఉంటుంది, 0. 5 గ్రాముల fat ,60 గ్రాముల కార్బోహైడ్రేట్స్, పోటీన్స్ 3.5 గ్రాములు, 7.6 గ్రాముల ఫైబర్ ఉంటుంది.

## ఆప్రికాట్స్ లోని సూక్ష్మ పోషకాలు

బీటా కెరోటిన్ 2163 మైక్రో గ్రాములు, విటమిన్ కె 3.1 మైక్రో గ్రామ్స్ , విటమిన్ ఇ 4.3 మిల్లి గ్రామ్స్, నియాసిన్ బి విటమిన్స్ 2. 5 మిల్లి గ్రాములు, పొటాషియం 1160 మిల్లి గ్రాముల ఆప్రికాట్ తో కంటి చూపు మెరుగుపడుతుంది

నేరేడు పండు లో విటమిన్ ఏ మరియు విటమిన్ సి లు అధికంగా ఉంటాయి, విటమిన్ ఏ వలన దృష్టి మందగించడం వంటి సమస్యను తగ్గించి, కంటి చూపు మెరుగుపరిచి కంటి చూపు సక్రమంగా ఉండటంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి.

## డ్రై నేరేడు పండు లో ఉండే విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది

ఆప్రికాట్స్ లో యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి, ఆప్రికాట్స్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ మన శరీరంలో ఉండే విషపదార్థాలను బయటకు పంపించడానికి ఉపయోగపడుతాయి.

శరీరంలోని కాన్సర్ కారకాలు అయిన ఫ్రీ రాడికల్స్ ని నియంత్రించడానికి చక్కగా సహకరిస్తాయి.

## గుండె ఆరోగ్యంగా ఉండటానికి ఆప్రికాట్ మంచిది

ఆప్రికాట్ గుండె ఆరోగ్యంగా ఉండానికి చక్కగా ఉపయోగపడుతుంది అలాగే ఆప్రికాట్ లో ఉండే పొటాషియం వలన హార్ట్ బీట్ ని రెగ్యులేట్ చేయడానికి సహకరిస్తుంది. ఎముకలు వాటి పని తీరుని మెరుగుపరుస్తుంది.

ఆప్రికాట్ లో ఉండే కాటచిన్స్ మరియు క్లోరోజెన్స్ వలన 70% ఫ్రీ రాడికల్స్ తొలిగిపోవడం తో పాటు టాక్షిన్స్ అన్ని వెళ్ళి పోవడం జరుగుతుంది. మన శరీరంలోని రసాయన ప్రక్రియలో జరిగే అక్షిడేటివ్ స్ట్రెస్ వలన మన కణజాలం లోని డిఎన్ఏ కి హాని జరిగే అవకాశం ఉంటుంది, ఆప్రికాట్ లో ఉండే విటమిన్ ఏ, ఇ మరియు కె లు మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచి మరియు డిఎన్ఎ ఆరోగ్యంగా ఉండటానికి సహకరిస్తాయి.

ఆప్రికాట్ లో ఉండే విటమిన్లు మరియు మినేరల్స్ వలన చర్మ అందంగా కాంతి వంతగా ఉండటానికి మారియు మొటిమలు దూరం చేయడంలో కూడా చక్కగా పనిచేస్తాయి.

**షుగర్ వ్యాదిని సైతం తగ్గించే అద్భుతమైన పండు నేరుడు పండు(ఆప్రికాట్)**

నేరేడు గింజలలో మధుమేహం వ్యాదిని తగ్గించడానికి ఉపయోగపడె ఔషద విలువలు ఉంటాయి. నేరేడు పండును క్రమంగా తీసుకోవడం వలన మరియు నేరేడు పండులోని గింజలను పొడి చేసి చూర్ణం లాగా తీసుకవడం వలన రక్తంలోని చెక్కర స్థాయి తగ్గిపోయి షుగర్ వ్యాది అదుపులో ఉంటుంది. షుగర్ వ్యాది ఉన్నవారిలో ఇన్సులిన్ సక్రమంగా విడుదల జరగదు ఈ నేరేడు గింజలు రోజు సక్రమంగా తీసుకోవడం వలన ఇన్సులిన్ ఉత్పత్తి సక్రమనగా జరుగుతుంది.

నేరేడు గింజల చూర్ణాన్ని ఒక మూడు గ్రాముల పాటు మూడు పూటలు తీసుకోవడం వలన ఇన్సులిన్ చక్కగా విడుదల అవడం మరియు విడుదల అయిన ఇన్సులిన్ చక్కగా ఉపయోగకరంగా ఉండటానికి సహకరిస్తుంది. మధుమేహ వ్యాది ఉన్నవారికి ఎక్కువగా దాహం వేస్తూ ఉంటుంది. దహార్తిని తగ్గించడానికి రోజు నేరేడు పండు తీసుకోవడం లేదా నేరేడు గింజల చూర్ణం తీసుకోవడం ఉత్తమం.

## పైల్స్ ని తగ్గించడానికి నెరుడుపండు

నేరేడు పండు తినడం వలన పైల్స్ తగ్గిపోవడానికి సహకరిస్తాయి నేరేడు పండుకు మాలినాలను దూరం చెసి జీర్ణ సంబందిత సమస్యలను దూరం చేసే గుణం వలన శరీరంలోని మాలినాలను దూరం చేసి ఎటువంటి వ్యర్థ పదార్థాలు లేకుండా పేగులను శుబ్రపరుస్తాయి మల బద్దకం సమస్యను దూరం చేస్తాయి.

# ఆముదం నూనెతో ఆరోగ్య ప్రయోజనాలు

పూర్వ కాలంలో ఆముదం నూనెను ఎక్కువగా వాడేవారు, కావున మన ఇంట్లో పెద్దల జుట్టు దృడంగా బలంగా పొడువుగా ఉండేది.
ఆముదం నూనె జుట్టు పెరగడానికి చాలా చక్కగా పనిచేస్తుంది ఈ ఆముదం నూనె వారానికి మూడు సార్లు జుట్టుకి పెట్టుకోవడం వలన జుట్టు బాగా పెరిగి చుండ్రు లేకుండా ఉండటానికి ఉపయోగపడుతుంది.
ఆముదం నూనె జుట్టుకి ఎలా పెట్టుకోవలో తెలుసుకుందాం.
ఆముదం నూనె జుట్టుకి పెట్టుకునేటప్పుడు కొబ్బరి నూనె కూడా కలిపి తీసుకోవాలి. కొబ్బరి ఆయిల్ లో విటమిన్ ఎ మరియు విటమిన్ కె లు కూడా ఉంటాయి.
అయితే ఆముదం నూనె 1 స్పూన్ తీసుకుంటే కొబ్బరి నూనె 2 స్పూన్స్ తీసుకోవాలి ఆముదం నూనె జీగాటగా ఉండటం వలన కొబ్బరి నూనె కలపడం మంచిది.
కొబ్బరి నూనె కాకుండా వేరే ఏ ఇతర నూనె అయిన పెట్టుకోవచ్చు. ఆముదం నూనె మరియు కొబ్బరి నూనె (జుట్టుకి వాడే ఇతర నూనెలు) ఈ రెండు రకాల నూనెలను తీసుకొని బాగా కలిపి జుట్టుకు అంటే తలకు పెట్టాలి, జుట్టు మొదటి బాగానికి అందేలా నూనె పెట్టాలి.
జుట్టుకు నూనె పెట్టిన తరువాత ఐదు నుండి పది నిమిషాల పాటు మర్దన చేయాలి. ఇలా చేయడం వలన తల బాగంలో రక్త ప్రసరణ బాగా జరిగి జుట్టు పెరగడానికి చక్కగా సహాయపడుతుంది

**ఆముదం నూనె ఉపయోగాలు**

ఆముదం నూనె వాడితే చాలా సమస్యలుకు పరిష్కారం దొరుకుతుంది.
సాధారణంగా నులిపురుగు మరియు మలబద్ధకం నివారణ కోసం ఆముదం నూనె ఎక్కువగా వాడుతారు. అయితే నాలుగు స్పూన్స్ కొబ్బరి నూనె తీసుకొని 2 స్పూన్స్ ఆముదం నూనె కలిపి మెత్తని వస్త్రాన్ని అందులో ముంచి పొట్ట మీద రాత్రి అంతా అలాగే ఉంచాలి. ఇలా చేయడం వలన ఉదయం వరకు నులి పురుగులు చనిపోతాయి.
ఆముదం నూనె కీళ్ల నొప్పులు తగ్గడానికి మంచి ఔషదంలాగా పని చేస్తుంది. కీళ్ల నొప్పులు ఉన్న చోట ఆముదం నూనెతో మర్దన చేయాలి. ఆముదం నూనెలో ముంచిన వస్త్రాన్ని నొప్పి ఉన్న చోట ప్లాస్టిక్ కవర్ తో కట్టాలి ఇలా ఒక గంట సేపు ఉంచాలి, ఆ తరువాత ఆ ప్రదేశంలో వేడినీటితో లేదా వేడి వస్తువుని పెట్టి కొద్దిసేపు మర్దన చేయాలి.



ఆముదం నూనె ముఖానికి కూడా పెట్టవచ్చు, ఎండ వల్ల కమిలిపోయి నల్లగా అయిన చర్మం మళ్ళీ మామూలుగా అవ్వాలి అంటే ఆముదం నూనె పూతలాగా పూసి ఒక గంట తరువాత కడగాలి.
ఆముదం నూనె చర్మ సౌందర్యానికి అద్భుత ఔషదం అని చెప్పవచ్చు, ఆముదం నూనెను చర్మం పైన పూతలాగా పూయాలి ఇలా చేయడం వలన చర్మం బిగుతుగా అవ్వడమే కాకుండా ముడతలు కూడా తగ్గుతాయి. ఆముదం చర్మం అడుగున ఉండే కొల్లజెన్ ఉత్పత్తిని పెంచుతుంది.

# చర్మం కాంతివంతం చేసే శెనగపిండి ఫేస్ ప్యాక్



శెనగపిండి ఫేస్ ప్యాక్ ఇది మచ్చలు, మొటిమలు, ఎండ వల్ల నల్లగా మారిన చర్మాన్ని మరియు అనేక చర్మ సమస్యలతో పోరాడుతుంది

శెనగపిండి ఫేస్ ప్యాక్ గురించి చెప్పాలంటే చర్మ సమస్యలను తగ్గించే అద్భుతమైన ఔషధం అని చెప్పవచ్చు శనగపిండిలో సహజంగా మొటిమలను తొలగించే కొన్ని లక్షణాలు ఉన్నాయి మరియు శతాబ్దాలుగా చర్మ సౌందర్యానికి భారతదేశంలో దీనిని మనం ఉపయోగిస్తున్నాము.

శనగపిండిలో ఉండే జింక్ ముఖంపై వచ్చే మొటిమలు కారణమయ్యే ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది మరియు అదనపు జిడ్డు (సెబమ్) ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది ఎర్రబడిన చర్మాన్ని తగ్గించి మీ చర్మం నీ అందంగా కాంతివంతంగా చేస్తుంది శెనగపిండి ఫేస్ ప్యాక్

## శెనగపిండి ఫేస్ ప్యాక్ ప్రయోజనాలు

శనగపిండిలో ఆల్కలైజింగ్ లక్షణాలను కలిగి ఉంటుంది మరియు చర్మ సమతుల్యతను కాపాడుతుంది.
చర్మం లోపల ఉండే దుమ్ము మరియు విష పదార్థాలను తొలగిస్తుంది.
ముఖం నుండి అదనపు జిడ్డు తొలగిస్తుంది.
చర్మంపై తేమను సక్రమంగా ఉంచుతుంది.
చర్మాన్ని మృదువుగా చేస్తుంది.
ఇది చర్మ నలుపు ని తగ్గిస్తుంది.
చర్మానికి ప్రకాశవంతమైన అందాన్ని ఇస్తుంది.
ఇది అవాంఛిత జుట్టును తొలగించడంలో సహాయపడుతుంది.

శెనగపిండి ఫేస్ ప్యాక్
కలబంద మరియు శెనగపిండి ఫేస్ ప్యాక్

## కావాల్సినవి

1 టీస్పూన్ శెనగపిండి
1 టీస్పూన్ కలబంద గుజ్జు

## మీరు ఏమి చేయాలి

ముందుగా 1 స్పూన్ శెనగపిండి మరియు కలబంద గుజ్జును తీసుకుని వాటిని మెత్తని పేస్ట్ వచ్చేవరకూ రెండింటినీ బాగా కలపండి. వచ్చిన మిశ్రమాన్ని మీ మొహానికి ఫేస్ ప్యాక్ లాగా రాసుకుని 10-15 నిమిషాలు అలాగే ఉంచండి. చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి.

మీరు దీన్ని ఎంత తరచుగా చేయాలి
వారానికి రెండుసార్లు లేదా మూడుసార్లు చేయండి

# ఎండాకాలంలో వ్యాయామం చేస్తున్నారా? ఈ జాగ్రత్తలు పాటించండి



వర్కవుట్స్

కాలంతో సంబంధం లేకుండా క్రమం తప్పకుండా చేయాల్సిందే. చలికాలమైనా, ఎండాకాలమైనా శరీరానికి ఎప్పుడూ తగిన శ్రమ కల్పించినప్పుడే ఆరోగ్యంగా ఉంటాం. అయితే చాలా మంది చలికాలం రాగానే జిమ్‌లకు వెళ్లడం ప్రారంభిస్తారు, కండలు పెంచాలని వర్కవుట్స్ చేసేస్తుంటారు, ఉదయమే లేచి బ్యాడ్మింటన్ లాంటివి ఆడుతుంటారు. అయితే చలికాలంలో కండలు పెంచాలనుకునే వారు జిమ్ లకు వెళ్తే.. ఎండాకాలంలో బరువు తగ్గాలనుకునే వారు జిమ్‌లకు వెళ్తారని అనుకుంటారు. ఏది ఏమైనా మీరు సమ్మర్ లో వ్యాయామాలు చేయాలనుకుంటే మాత్రం తప్పకుండా కొన్ని జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా ఔట్ డోర్ వర్కవుట్స్ చేసే వారు తప్పనిసరిగా కొన్ని నియమాలు పాటించాలి. అప్పుడే అన్ని రకాలుగా వ్యాయామం సాఫీగా సాగిపోతుంది. వేసవికాలంలో వ్యాయామం చేయాలనుకుంటే ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి, ఎలాంటి నియమాలు పాటిస్తే సమ్మర్‌లో వర్కవుట్స్ సాఫీగా ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం. సరైన దుస్తులు ఎంచుకోవాలి: సరైన దుస్తులు ఎంచుకోవాలి: ఎండాకాలంలో చెమట ఎక్కువగా వస్తుంది. అందుకే వీలైనంత సౌకర్యంగా ఉండే దుస్తులు ధరించాలి. కాటన్ దుస్తులు అయితే చెమటను పీల్చుకుంటాయి. చాలా మంది కాటన్ దుస్తులు వేసుకోవాలని చెబుతుంటారు. అయితే కాటన్ దుస్తులు చెమటను పీల్చుకుని బరువుగా మారతాయి. అందుకే వదులుగా ఉండే దుస్తులు ధరించి ఎప్పటికప్పుడు చెమటను తుడుచుకోవాలి. శరీరంలో 50-70 శాతం నీరు ఉంటుంది. వేసవిలో శరీరం సరిగ్గా పని చేయడానికి నీరు చాలా అవసరం. శరీరం నుండి వ్యర్థాలు చెమట, మూత్రం రూపంలో బయటకు వెళ్లిపోతుంది. అలా శరీరంలో నీరు తగ్గుతుంది. దానిని భర్తీ చేయకపోతే డీహైడ్రేషన్ కు గురవుతాం. అలా కావొద్దంటే రోజూ తగినంత నీరు తాగాలి. చేసే పనిని బట్టి నీరు తాగుతుండాలి. వ్యాయామం చేసేటప్పుడు కూడా మధ్య మధ్యలో నీరు తాగుతుండాలి. వికారం, వాంతులు, మూత్రపిండ వైఫల్యం వంటి డీహైడ్రేషన్ యొక్క కొన్ని తీవ్రమైన ప్రభావాలను నివారించడానికి ఇది సాయం చేస్తుంది. పగలు నిద్రపోతున్నారా? పగటి పూట ఖచ్చితంగా ఎందుకు నిద్రపోకూడదు? పగటి నిద్రతో శరీరానికి భయకరమైన నష్టం...పగలు నిద్రపోతున్నారా? పగటి పూట ఖచ్చితంగా ఎందుకు నిద్రపోకూడదు? పగటి నిద్రతో శరీరానికి భయకరమైన నష్టం... శరీరం చెప్పేది వినాలి: శరీరం చెప్పేది వినాలి:



ఎండాకాలం చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎండ వేడిమిని తట్టుకోవడం కొంత మందికి చాలా కష్టంగా ఉంటుంది. మీరు వ్యాయామం చేస్తున్నప్పుడైనా శరీరం చూపించే కొన్ని సూచనలను చాలా జాగ్రత్తగా గమనించాలి. విపరీతమైన దాహం, వికారం, తిమ్మిర్లు, నోరు పొడిబారడం లాంటి సంకేతాలు కనిపిస్తే వెంటనే వర్కవుట్స్ ఆపేసి చల్లని ప్రదేశంలో కాసేపు సేదతీరాలి. నిమ్మరసం, గ్లూకోజ్ వాటర్ లాంటివి తాగిన తర్వాత తిరిగి తేలికపాటి వర్కవుట్స్ చేయవచ్చు.

AP 4PG 23 01 2025 THURSDAY qxp_Layout 1 22-01-2025 09:58 PM Page 4



# మీనాక్షి చౌదరి ఫస్ట్ క్రష్ ఎవరో తెలుసా.. ఎవరితో ప్రేమలో పడిందంటే?





చాలా మంది హీరోయిన్స్ విషయంలో తమ మొదటి సినిమా తోనే మంచి డెబ్యూ అందుకోవడంతో సాలిడ్ ఆఫర్స్ అందుకుంటారు కానీ కొందరి కేసుల్లో ఇలా ఉండదు. కొందరికి సరైన హిట్ రాకపోయినప్పటికీ వరుస ఆఫర్స్ వస్తూనే ఉంటాయి. ఇలా ఒక ఫ్లాప్ బ్యూటీ తెలుగు సినిమా సహా సౌత్ లో మంచి హ్యాపెనింగ్ హీరోయిన్ గా మారుతుంది.

కాగా ఆ హీరోయిన్ ఎవరో కాదు లేటెస్ట్ గా సంక్రాంతికి వస్తున్నాం తో సెన్సేషనల్ హిట్ అందుకున్న బ్యూటీ మీనాక్షి చౌదరి. కాగా మీనాక్షి సినిమాలోకి ఎంటర్ అయ్యిందే మాస్ మహారాజ ఖిలాడీ సినిమాతో అని అందరికీ తెలుసు. కాగా అందులో మీనాక్షి చూపించిన హాట్ షోకి తెలుగు యువత మెస్మరైజ్ కూడా అయ్యారు. అలా ఫ్లాప్ తోనే తన ఎంట్రీ ఇచ్చినప్పటికీ ఈ తర్వాత ఏమాత్రం తగ్గలేదు.

ఇలా ఒక హిట్టు ఒక ఫ్లాప్ తో తెలుగు సినిమాలో తమిళ్ సినిమాలో హాట్ టాపిక్ గా ఈమె నిలిచింది. అయితే ప్రతీ హీరోయిన్ విషయంలో ఉన్నట్టే ఈమెకి కూడా ఏమన్నా లవ్ స్టోరీలు ఉన్నాయా, అఫైర్స్ ఉన్నాయా అనేది కూడా అప్పుడప్పుడూ చర్చకి వస్తాయి. కాగా ఇపుడు ఇలానే ఓ ఇంట్రెస్టింగ్ ప్రశ్న యాంకర్ సుమ నుంచి ఆమెకి ఎదురు కాగా ఈమె లైఫ్ లో ఇప్పుడు వరకు ఎవరికీ తెలియని ఇంట్రస్టింగ్ చాప్టర్ ని చెప్తున్నాను అని తెలిపింది.

కాగా ప్రతీ ఒక్కరికీ అమ్మాయిలో అబ్బాయిలో తమ లైఫ్ లో కనీసం ఒక్కసారి అయినా కూడా ఒక క్రష్ తప్పకుండా ఉంటారు అని చెప్పుకొచ్చింది. అలానే తన లైఫ్ లో కూడా ఒక క్రష్ ఉన్నారని చెప్పుకొచ్చింది. తన లైఫ్ లో అది కూడా తొమ్మిదో తరగతిలోనే అంటూ అసలు విషయం చెప్పింది. తన టీచర్ అంటే ఎంతో క్రష్ ని తాను మాత్రమే కాదు తమ క్లాస్ లో మిగతా అమ్మాయిలు అంతా ఆ టీచర్ కి ఫ్లాట్ అయ్యిపోయాం అంటూ తన ఫస్ట్ క్రష్ కోసం రివీల్ చేసింది.

అయితే ఇపుడు మాత్రం ఎవరు లేరు అన్నట్టే చెప్పుకొచ్చింది. సినిమాలో కానీ బయట కానీ ఎలాంటి ప్రేమ వ్యవహారాలు లేవని అంటుంది. కాగా ఇదే సందర్భంలో తన పెళ్లి కోసం కూడా ఓపెన్ అయ్యింది. అయితే పెళ్లి చేసుకుంటాను కానీ ఇప్పుడప్పుడే కాదు కొంత సమయం తర్వాత చేసుకుంటాను అంటూ పెళ్లిపై కూడా ఒక క్లారిటీ ఇచ్చేసింది ఈ హ్యాపెనింగ్ హాట్ బ్యూటీ. కాగా ఈ కొన్ని నెలల్లోనే తమిళ్ నుంచి ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం అలాగే తెలుగులో మెకానిక్ రాకీ ఇపుడు సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాలతో పలకరించింది. ఇక ముందు కూడా మరిన్ని సినిమాలు తెలుగులో మరియు తమిళ్ లో కూడా చేస్తుంది.




# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# ఆమె కోసం నిరాహార దీక్ష చేస్తా.. దారుణంగా అన్యాయం అంటూ నరేష్ సంచలన వ్యాఖ్యలు



సినీ పరిశ్రమలో సుదీర్ఘకాలం నటుడిగా, నిర్మాతగా కొనసాగుతున్న వారిలో సర్ వీకే నరేష్ ఒకరు. ఆయన తెలుగు సినిమా పరిశ్రమలో 52 ఏళ్లు పూర్తి చేసుకొన్నారు. అంతేకాకుండా జనవరి 20వ తేదీ ఆయన పుట్టిన రోజు. ఈ సందర్భంగా తన తన జీవిత భాగస్వామి పవిత్రా లోకేష్‌తో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తన తల్లి విజయ నిర్మల గారికి, తెలుగు ప్రముఖులకు జరుగుతున్న అన్యాయం గురించి గళమెత్తారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ..

మా అమ్మ విజయనిర్మల అని కాదు. ఇండస్ట్రీలో చాలా మంది గొప్ప వాళ్లకు పద్మ అవార్డులు రాలేదు. పద్మ అవార్డుకు అర్హులైన వారిలో వరల్డ్‌లో మోస్ట్ డిజైరబుల్ పర్సన్ మా అమ్మ అని గొప్పగా చెప్పుకొంటాను. ఎందుకంటే ఆమె ఓ మహిళ డైరెక్టర్‌గా 46 సినిమాలకు దర్శకత్వం వహించారు. అయినా ఆమెకు పద్మ పురస్కారం రాకపోవడం చాలా బాధాకరం. కొంత బాధతో ఆగ్రహంతో చెబుతున్నాను. నా తల్లి బతికి ఉన్న సమయంలో ఆమెకు ఇష్టం లేకపోయినా ఢిల్లీ వరకు క్యాంపెయిన్ చేశాను. కానీ ఫలితం లేకపోయింది అని వీకే నరేష్ అన్నారు.

ఒక తెలుగు మహిళగా పద్మ అవార్డుకు అర్హత ఉందని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా స్వయంగా రికమండేషన్ పంపించారు. కాబోతే అక్కడికి వెళ్లినప్పుడు.. కొన్ని అదృశ్య శక్తులు మాకు వ్యతిరేకంగా పనిచేశాయి. వారి గురించి, ఆ వివాదాస్పద అంశాల గురించి నేను మాట్లాడను. బీజేపీ వచ్చిన తర్వాత పద్మ అవార్డులను అర్హత ఇవ్వడంలో ఖచ్చితంగా మార్పు కనిపిస్తున్నది. ఈ పరిస్థితుల్లో మరోసారి మా అమ్మకు పద్మ అవార్డు కోసం సిఫారసు చేస్తాను అని ఆయన తెలిపారు.

తెలుగు వారికి పద్మ అవార్డుల్లో అన్యాయం జరుగుతున్నది నిజమే. ఢిల్లీ లెవెల్స్ అవార్డులను ప్రభావితం చేసే వ్యక్తులు చాలా మంది ఉన్నారు. అంతేందుకు ఎన్టీఆర్‌కు భారత రత్న రాలేదు. తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన వ్యక్తికే గుర్తింపు లేదు. తెలుగు వారెందరికో ఈ అవార్డులు రాలేదు. ఎన్టీఆర్, విజయ నిర్మల లాంటి గొప్ప వాళ్లకు అవార్డులు రావాల్సిన అవసరం ఉంది. నేను ఇక నుంచి క్యాంపెయిన్ చేస్తాను అని నరేష్ అన్నారు.

# బచ్చల మల్లి మూవీ రివ్యూ అండ్ రేటింగ్

చిన్నతనంలో చదువుల్లో బచ్చల మల్లి (అల్లరి నరేష్) టాప్ స్టూడెంట్ మాత్రమే కాకుండా పదో తరగతిలో మెరిట్ స్టూడెంట్. అయితే ఓ కారణంగా తండ్రిపై విపరీతమైన ద్వేషం పెంచుకొంటాడు. తన తల్లికి తండ్రి చేసిన అన్యాయానికి మానసికంగా చలించిపోవడమే కాకుండా వీధి రౌడీగా మారిపోతాడు. మద్యం, మగువలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటాడు. అలాంటి పరిస్థితుల్లో మల్లి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) వస్తుంది.

ఉన్నత చదువులు చదువుతాడునుకొన్న మల్లీ జీవితం రోడ్డు పాలు కావడానికి కారణమేమిటి? తండ్రిపై పీకల్లోతు ద్వేషాన్ని ఎందుకు పెంచుకొన్నాడు? తండ్రిపై కోపం తన జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? కావేరి తన జీవితంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు ఎఫెక్ట్ ఏమిటి? జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకొన్న మల్లీ ప్రేమను కావేరి ఫ్యామిలీ అంగీకరించిందా? మల్లి జీవితం గాడిన పడిందా? పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ (రావు రమేష్), గణపతి రాజు (అచ్యుత్ కుమార్) పాత్రలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే బచ్చల మల్లి సినిమా కథ.

గాడి తప్పిన మల్లీ జీవితం గురించి చెప్పే ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థి లైఫ్ ఎలా ఊగిసలాడిందనే పాయింట్‌తో ఎమోషనల్‌గానే దర్శకుడు సుబ్బు మంగాదేవి మొదలుపెట్టాడు. కానీ రొటీన్ సన్నివేశాలు, కొత్తదనం లేని కథ, కథనాల కారణంగా ఏదో పాత సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కల్పించినప్పటికీ.. మధ్యలో కొన్ని సీన్లు హృదయానికి టచ్ అయ్యేలా రాసుకోవడం ఆయన ప్రతిభకు అద్దం పట్టిందని చెప్పవచ్చు. రకరకాల ఎమోషన్స్‌తో ప్రీ క్లైమాక్స్ వరకు కథను లాగినట్టు అనిపించినా.. చివరి 20 నిమిషాల్లో స్టోరీని గ్రిప్పింగ్‌గా, ఎమోషనల్‌గా, గుండెను పిండేసేలా చేసిన విధానంతో ఫుల్ మార్కులు కొట్టేశాడనిపిస్తుంది.

కమెడియన్‌గా ముద్ర వేసుకొన్నప్పటికీ.. ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో, మహర్షి లాంటి సినిమాలతో నటుడిగా తనలోని మరో కోణంతో విశేషంగా అభిమానులు సంపాదించుకొన్న యాక్టర్ అల్లరి నరేష్. తనలోని నటుడిని బయటకు లాగే ప్రయత్నంలో చేసిన చిత్రం బచ్చల మల్లి సినిమాగా చెప్పుకోవచ్చు. మల్లిగా తన పాత్రలో పరకాయ ప్రవేశమే చేశారనే చెప్పాలి. కమెడియన్ నరేష్‌కు ఎక్కడా పొంతనా ఉండదు. ప్రీ క్లైమాక్స్ నుంచి చివరి సీన్ వరకు సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టడమే కాకుండా అవార్డు విన్నింగ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారని చెప్పవచ్చు. అల్లరి నరేష్ కెరీర్‌లో మరో బెస్ట్ మూవీగా ఈ సినిమాను చెప్పుకోవచ్చు.

సాంకేతిక విభాగాల విషయానికి వస్తే.. సినిమాటోగ్రఫి, మ్యూజిక్, యాక్షన్ కోరియోగ్రఫి ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. తుని పరిసర ప్రాంతాలను అందంగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. పాటలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్ సినిమాను గ్రిప్పింగ్‌గా మార్చింది. ఉత్తమ చిత్రాలను అందించే రాజేశ్ దండ అనసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి.

బచ్చల మల్లి సినిమా గురించి ఫైనల్‌గా చెప్పాలంటే.. అల్లరి నరేష్ పెర్ఫార్మెన్స్, యాక్షన్ సన్నివేశాలు, అమృత అయ్యర్‌తో ఎమోషనల్ లవ్ ట్రాక్, ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే ఎమోషనల్ ఎపిసోడ్ సినిమాకు ప్లస్ పాయింట్స్. పాత కథే అయినప్పటికీ.. భావోద్వేగాలు కొన్ని చోట్ల బలంగా వర్కవుట్ అయ్యాయి. అచ్యుత్ కుమార్ పాత్రను మధ్యలోనే వదిలేయడం వల్ల కన్‌ఫ్యూజన్ రేకేత్తుతుంది. హరితేజ ట్రాక్ చాలా బాగుండటమే కాకుండా సీరియస్‌గా నడిచే కథలో కొంత వినోదాన్ని జొప్పించేలా చేసింది. మంచి కంటెంట్, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమా. ఈ వారం థియేటర్‌లో చూడదగిన సినిమాల్లో ఒకటి. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలను ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com